ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

జనవరి 2015

వెల: ₹10



ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

సంపుటం: 72 సంచిక: 1 జనవరి 2015



యం జజ్ఞౌ కేవలం సమ్యక్ శ్రీదక్షిణేశ్వరేశ్వరః।
విచార్యతే కిమస్మాభిస్తస్య గౌరవలాఘవే॥
తతోఽద్య వాదసందేహౌ త్యక్త్వా జన్మతిథౌ ప్రభోః।
భజ శివం నరేంద్రం తం తథా కృతార్థతాం వ్రజ॥

ఎవరినైతే సాక్షాత్తూ దక్షిణేశ్వరేశ్వరుడైన భగవాన్ శ్రీరామకృష్ణులు శ్లాఘించారో, అలాంటి మహనీయుని మాహాత్మ్యాన్నీ, సూక్ష్మత్వాన్నీ చర్చించడానికి మనమెంతటివారం! అందువల్ల వాదాలను, సందేహాలను విడిచిపెట్టి శివావతారుడైన నరేంద్రుణ్ణి ఆయన జన్మతిథినాడు ఆరాధించి కృతార్థులమవుదాం. *('శ్రీ వివేకానంద రహస్య దశకం' నుండి)*

## సూక్తి సౌరభం

అన్యస్మాత్ లబ్ధపదః ప్రాయో
నీచోపి దుఃసహో భవతి।
రవిరపి న దహతి తా దృక్
యాదృక్ దహతి వాలుకా నికరః॥

"అల్పుడు ఎవర్నో పట్టుకొని పదవి సంపాదిస్తాడు. ఇక అతడికి పట్టపగ్గాలుండవు. సూర్యకాంతిని భరించవచ్చు. కానీ ఆ సూర్యకాంతి వల్ల వేడెక్కిన ఇసుకపై కాలు పెట్టడం కూడా కష్టమే"

ధాత్రి జనుల కెల్ల తగ నెరిగించెద
నొనర హరు నెరంగు నుపము యొకటి
మనసు చెదర నీక మహిమతో జూచుటే!
విశ్వదాభిరామ వినుర వేమ!

"ఓ వేమా! భువిజనులందరూ తరించేందుకు సులభమైన ఒక ఉపాయాన్ని తెలియ పరుస్తున్నాను. ఎవరి మనస్సు స్థిరంగా, నిర్మలంగా ఉంటుందో వారు తప్పక భగవంతుణ్ణి కనుగొనగలరు."

# లోపలి పేజీల్లో...


6 సంపాదకీయం
శ్రేయస్సునిచ్చే కల్పతరువు

8 గోరుముద్ద
తత్త్వమసి

9 వెలుగుల కేతనం సంక్రాంతి

10 పలికెడిది భాగవతం
ఈశ్వర వశము విశ్వము

12 మన సంస్కృతి
మన సంగీత కళ

13 దివ్యశక్తి ప్రభావం

15 నాటికి నాడే నా చదువు

16 పరిప్రశ్న

17 రామకృష్ణ భక్తి సూత్రాలు

18 విషయతృష్ణ ఉపశమనం

19 మతసామరస్యం పరిమళించినవేళ...

20 రక్షించేది ఎవరు?

21 ధీరవాణి
శ్రేయోమార్గం!

22 ప్రేమామృత మూర్తి స్వామీజీ

24 ఏకాగ్రతా సాధన!

26 ఎర్రచీర పైట చెరగు!

27 యువవాణి
యుగానికొక్కడు!

28 ఆ జ్ఞాపకాల తీరంలో...

30 మనసుంటేనే మనిషి!

31 వినడమూ విజ్ఞతే!

32 జీవనోద్యానంలో మానవతా పరిమళాలు
ఖాళీ చేతులతో ఎలా పంపాలి? / అవినీతికి ఆరంభం

33 ముందుకు సాగిపో!

35 వికాస మంత్రాలు

36 భగవద్గీత – సద్గుణ సుధ
సుఖదుఃఖాల బాటలో జీవనయాత్ర

37 జీవన వేదం – స్వామీజీ కథల సారం
వారసత్వ సిద్ధాంతం / సాక్షాత్తూ దేవత

38 బొమ్మల కథ
ప్రశాంత చిత్తంలో పరమానందం

41 మహాపురుషుని సాన్నిధ్య స్మృతులు


ఈ సంచికలోని రచయిత(త్రు)ల అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గానీ, హైదరాబాద్ రామకృష్ణ మఠం గానీ వాటికి బాధ్యత వహించజాలరు. – సంపాదకులు

*ప్రియ పాఠకులారా!*

## శ్రీరామకృష్ణ ప్రభ చందాదారులకు విన్నపం

- 'శ్రీరామకృష్ణ ప్రభ' పత్రిక కవరు మీద చిరునామాకు పైన మీ చందా నంబరు, కుడి వైపున మీ చందా గడువు ముగిసే నెల ఉంటాయి. మీ చందా గడువు పూర్తయ్యే నెలకు ముందుగానే సొమ్మును చెల్లించి చందాను పునరుద్ధరించుకోండి.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నంబరు పేర్కొనాల్సిందిగా మనవి.
- మీ చిరునామా మారిన పక్షంలో 7వ తేదీ లోగా మాకు తెలియపరచినట్లయితే, వచ్చే నెల సంచిక నుండి మీ కొత్త చిరునామాకు పంపబడును.
- ప్రతీ నెల 26 లేదా 27వ తేదీల్లో పత్రిక పోస్ట్ అవుతుంది. మీకు పత్రిక 15వ తేదీ లోపుగా చేరనట్లయితే, వెంటనే మాకు తెలియజేయగలరు.

శ్రీరామకృష్ణ ప్రభ ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ.... – సర్క్యులేషన్ మేనేజర్


KCP CEMENT
CONCRETE CEMENT
Since 1958

With Best Compliments From
CHAIRMAN & MANAGING DIRECTOR
THE KCP LIMITED
KCP కంపెనీ వారు "శ్రీరామకృష్ణ ప్రభ" మాసపత్రికను
1000 గ్రంథాలయాలకు స్పాన్సర్ చేశారు

KCP Sreshtaa CEMENT
THE NEW GENERATION CEMENT

Cement Marketing Division : Plot No. 10, Gayatri Hills, MP & MLA's Colony, Road No. 10 C, Jubilee Hills, HYDERABAD - 500033.
Tel : 040-2325 3503 to 505, Fax : 2325 3500, Cell : +91 99895 97775 / 9866305145, E-mail : ramakrishna.k@kcp.co.in
Registered Office : No. 2, Dr.P.V.Cherian Crescent, Egmore, CHENNAI - 600 008. Tel : 044 66772668, Fax: 044 66772620, CIN L65991TN1941PLC001128

సంపాదకీయం

భగవాన్ శ్రీరామకృష్ణుల జీవితాన్ని అధ్యయనం చేసిన భక్తుల స్మృతిపథంలో చిరస్థాయిగా నిలచిపోయే విశేషదినం - 1886 జనవరి 1వ తేదీ. కలకత్తాలోని కాశీపూర్ ఉద్యానగృహంలో శ్రీరామకృష్ణులు 'కల్పతరువు'గా భక్తుల మనోభీష్టాలను నెరవేర్చిన శుభదినం. అందుకే భక్తులు తమ అభీష్టాలను నెరవేర్చమని జనవరి 1న శ్రీరామకృష్ణులను ప్రార్థించడం ఓ సంప్రదాయంగా మారింది.



# శ్రేయస్సునిచ్చే కల్పతరువు

అయితే, 'నిజంగా శ్రీరామకృష్ణులు జనవరి 1న భక్తులు కోరిన కోరికల్ని తీర్చినట్లయితే, ఆ రోజున రామకృష్ణ మఠ కేంద్రాలన్నీ జనసందోహంతో కిటకిటలాడాలి కదా? కానీ భక్తుల రద్దీ ఉండదే!' అని చాలామందికి సందేహం రావచ్చు. బహుశా, భవిష్యత్తులో లక్షలకొద్దీ జనం వస్తే, ప్రత్యేక రక్షణ బలగాల అవసరం ఉంటుందని ఊహించిన శ్రీరామకృష్ణులు అలాంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తపడ్డారేమో!

**ప్రాపంచిక సిరులు కాదు... పారమార్థిక సిరులు:** 1886 జనవరి 1న కాశీపూర్ ఉద్యానంలో ఉన్న భక్తుల వద్దకు శ్రీరామకృష్ణులే స్వయంగా వెళ్ళి, 'మీ అందరిలో ఆత్మోద్దీపన మవుగాక!' అని ఆశీర్వదించారు. అంతేగానీ, 'మీరందరూ సిరిసంపదలతో తులతూగుదురుగాక!' అని గానీ; 'మీరందరూ భోగభాగ్యాలతో జీవింతురుగాక!' అని గానీ దీవించలేదు. అలా సంపదలు కావాలని కోరిన ఉపేంద్రనాథ్ లాంటి భక్తుల కోర్కెలను కూడా తీర్చారు. కానీ శ్రీరామకృష్ణులు ముఖ్యంగా భక్తులు ప్రాపంచిక సిరులతో గాక, పారమార్థిక సిరులతో తులతూగాలని ఆశించారు; తాత్కాలిక ఆనందం గాక, శాశ్వతానందం పొందాలని తపించారు; విషయ సుఖాలను అనుభవించడం గాక, అమరత్వాన్నిచ్చే అమృతాన్ని గ్రోలాలని కాంక్షించారు.

'భోగాలను కాదు, భగవంతుణ్ణి కోరుకోండి' అని అంటే మనలో ఎంతమందిమి నిజంగా భగవంతుణ్ణే కోరుకుంటాం? ఇహలోక సుఖాలు వద్దు, పరలోక సుఖాలనే ప్రసాదించమంటూ ఎంతమందిమి ప్రార్థిస్తాం? 'ఆధ్యాత్మిక చింతన చేయండి, ప్రాపంచిక చింతలను వదలండి' అని బోధించిన మహాత్ముల దరిదాపులకు కూడా జనం రారని శ్రీరామకృష్ణులకు బాగా తెలుసు. అందుకే ఆయన చేయి విరిగి కష్టపడుతున్నట్లు, గొంతు వ్రణంతో బాధపడుతున్నట్లు నటించేవారు. అలా చేయడం వల్ల 'ఈయనే ఇన్ని బాధలు పడుతున్నారు. ఇక మన బాధల్ని ఏం తీరుస్తారు!' అని వచ్చిన భక్తులు తిరిగి వెళ్ళిపోతారనేవారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రాపంచిక కోరికలతో వచ్చిన భక్తులు కాకుండా కేవలం పరమాత్ముణ్ణి పొందాలనుకునే నిజమైన భక్తులు మాత్రమే తన దగ్గరకు వస్తారన్నది ఆయన భావన.

**యోగసహాయకుడు:** కష్టాలు లేకుండా జీవితం సుఖంగా సాగిపోవాలనుకోవడం మానవ స్వభావం. కానీ ప్రాపంచిక ఆనందాన్ని కోరుకునేవాడు పారమార్థిక ఆనందాన్ని పొందలేడు. పారమార్థిక ఆనందాన్ని కోరుకునేవాడు ప్రాపంచిక జీవితంలో ఆనందాన్ని పొందలేడు. అందుకే కబీర్‌దాస్ భగవంతుణ్ణే కోరుకున్నవారికి ఈ ప్రపంచంలో కష్టాలూ, కన్నీళ్ళూ తప్పవని గుర్తుచేస్తూ...

**సుఖియా సబ్ సంసార్ హై, ఖాయే ఔర్ సోయే ।**
**దుఃఖియా దాస్ కబీర్ హై, జాగే ఔర్ రోయే ॥**

'తిని, నిద్రపోయేవాడికి (ప్రాపంచికుడికి) ఈ ప్రపంచం సుఖదాయకమే! కానీ భగవంతుని కోసం నిద్రపోకుండా ఏడ్చే ఈ కబీర్‌దాస్‌కి (పారమార్థికుడికి) మాత్రం దుఃఖ కారకమే!' అని అంటాడు.

మరి కల్పతరువైన శ్రీరామకృష్ణులను ఆశ్రయిస్తే భక్తుల కష్టాలను తొలగించరా? కోరికలను నెరవేర్చరా? అనే సందేహం కలుగుతుంది. ఆయన భక్తుల కష్టాలను తొలగిస్తారు, కోరిన కోర్కెలను తీరుస్తారు. కానీ, పిల్లవాడు ఏడుస్తున్నాడు కదా అని అడిగినవన్నీ తండ్రి ఇస్తే, ఆ పిల్లవాడు ఎన్నటికీ ప్రయోజకుడు కాలేడు. అలాగే, భక్తులు కోరినవన్నీ ఇస్తూ ఉంటే ప్రాపంచిక సుఖాలను వదలి, పారమార్థికోన్నతిని సాధించలేరని

శ్రీరామకృష్ణులకు తెలుసు. అందుకే అడిగినవన్నీ ఇవ్వకుండా, అవసరమైనవే ఇచ్చి భక్తుల ఆధ్యాత్మికోన్నతికి తోడ్పడే యోగసహాయకులు శ్రీరామకృష్ణులు. అందుకే స్వామి వివేకానంద **'జృంభిత యుగ ఈశ్వర జగదీశ్వర యోగసహాయ్ -** ఆధ్యాత్మిక మార్గంలో సహాయమందించడానికి ఆధునిక యుగంలో అవతరించిన జగదీశ్వరుడవు నీవు' అని స్తుతించారు.

**కోరికల్ని త్రుంచే కల్పతరువు:** మన పురాణాల్లో వర్ణించిన కల్పతరువుకీ, ఈ ఆధునిక కల్పతరువుకీ మధ్య ఒక ముఖ్యమైన తేడా ఉంది. పురాతన కల్పతరువును ఆశ్రయిస్తే మన కోరికలను తీరుస్తుంది. ఈ ఆధునిక కల్పతరువు (శ్రీరామకృష్ణుల)ను ఆశ్రయిస్తే మన కోరికల్ని త్రుంచుతుంది.

మన దుఃఖానికి కారణం కోరికలే. కాబట్టి మనస్సులోని కోరికలను త్రుంచివేయగలిగినవాడే నిజమైన సుఖవంతుడు. అందుకే భగవాన్ శ్రీకృష్ణుడు నిజమైన సుఖవంతుడెవరో వివరిస్తూ...

**శక్నోతీ హైవ యః సోఢుం ప్రాక్ శరీర విమోక్షణాత్ ।**
**కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః ॥** *(గీత.5-23)*

'ఈ శరీరాన్ని త్యజించక ముందే కామక్రోధాల వేగాన్ని సహించగలిగినవాడే యోగి. అతడే నిజమైన సుఖవంతుడు' అని తెలిపాడు.

అందుకే శ్రీరామకృష్ణులు తనను ఆశ్రయించిన భక్తులు తాత్కాలిక సుఖం కాకుండా, శాశ్వత సుఖం పొందాలని ఆకాంక్షించేవారు. అందుకు ఆటంకాలైన కామక్రోధాలు, లోభమోహాలు, అసూయాహంకారాలను తొలగించి భక్తులకు పరిపూర్ణతను ప్రసాదించేవారు. శ్రీరామకృష్ణులను ఆశ్రయించి పరిపూర్ణతను సాధించిన కొంతమంది భక్తుల గురించి తెలుసుకుందాం:

నరేంద్రుడు (స్వామి వివేకానంద) ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పుడు శ్రీరామకృష్ణుల వద్దకు వెళ్ళి తన కష్టాలను తీర్చమని వేడుకున్నాడు. అందుకు ఆయన, జగన్మాతను ప్రార్థించమని సూచించారు. ప్రాపంచిక సిరులను అడగడం కోసం వెళ్ళిన నరేంద్రుడు పారమార్థిక సిరులైన భక్తి జ్ఞాన వైరాగ్యాలను కోరుకునేలా లీలను ప్రదర్శించారు శ్రీరామకృష్ణులు. ఆ తరువాత కుటుంబ కనీస అవసరాలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఉండేలా నరేంద్రుణ్ణి ఆశీర్వదించారు.

మహాపండితులు, సాధకులైన వైష్ణవచరణ్, గౌరీ పండితుడు, పద్మలోచన్, నారాయణశాస్త్రి లాంటి వారు శ్రీరామకృష్ణులను ఆశ్రయించిన తరువాత భగవద్దర్శనానికి అవరోధంగా నిలచిన వారిలోని పాండిత్యాహంకారం తొలగింది. పారమార్థిక అనుభూతులను పొంది, తమ జీవితాలను సార్థకం చేసుకున్నారు.

శ్రీరామకృష్ణులకు చికిత్స చేసిన డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్‌కు దైవభక్తి లేశమైనా లేదు. శ్రీరామకృష్ణులను అందరూ భగవదవతారంగా భావించి పూజిస్తుంటే, అతడు మాత్రం శ్రీరామకృష్ణులను ఒక సాధారణ పూజారిగానే భావించేవాడు. అందుకే అతడు శ్రీరామకృష్ణుల్ని ఏకవచనంతో సంబోధించేవాడు. శ్రీరామకృష్ణులకు చికిత్స చేస్తున్నప్పుడు ఏర్పడిన పరిచయం వల్ల డాక్టర్, శ్రీరామకృష్ణుల పట్ల ఆకర్షితుడయ్యాడు. 'ఇతరులెవ్వరూ ఆయనతో మాట్లాడవద్దు, ఆయనకు విశ్రాంతి అవసరం' అని అందరినీ వారిస్తూ డాక్టర్ మాత్రం గంటల కొద్దీ శ్రీరామకృష్ణులతో మాట్లాడేవాడు. 'మీతో మాట్లాడుతుంటే నాకు అపరిమితమైన ఆనందం కలుగుతుంది' అని డాక్టర్ తన అనుభూతిని వ్యక్తపరిచేవాడు. శ్రీరామకృష్ణుని సాన్నిధ్యం లౌకిక భావాలున్న వ్యక్తిలో కూడా అలౌకికానందాన్ని కలిగించింది.

గిరీశ్ చంద్ర ఘోష్ ప్రాపంచిక సుఖాల మత్తులో మునిగితేలేవాడు. అలాంటి వ్యక్తి శ్రీరామకృష్ణులను ఆశ్రయించగానే అతడిలోని కామ క్రోధ మోహాలు పూర్తిగా తొలగిపోయాయి. ఒక మహాపాపిని పరిపూర్ణ వ్యక్తిగా మలచారు శ్రీరామకృష్ణులు. ఒకసారి ఓ భక్తుడు స్వామి వివేకానందను దర్శించుకోవాలని బేలూరు మఠానికి బయలు దేరుతుండగా గిరీశ్ చంద్ర ఘోష్ అతనితో - 'శ్రీరామకృష్ణులు, స్వామీజీని మహోన్నతునిగా తీర్చిదిద్దడంలో గొప్పేముంది? ఈ భూమండలంపై నేను చేయని పాపమంటూ లేదు. అలాంటి నన్ను పవిత్రునిగా మలచిన శ్రీరామకృష్ణుల మాహాత్మ్యాన్ని గుర్తించు' అని చెప్పారు.

శ్రీరామకృష్ణుల తాంత్రిక గురువైన భైరవీ బ్రాహ్మణి శ్రీరామకృష్ణులు ఎవరితోనైనా సన్నిహితంగా మాట్లాడినా, మర్యాద చూపినా, చివరికి శారదామాతతో మాట్లాడినా అసూయతో రగిలిపోయేది. బ్రాహ్మణిలో పొడసూపిన ఈ దుర్గుణాన్ని తొలగించి ఆమెకు పరిపూర్ణతను ప్రసాదించారు శ్రీరామకృష్ణులు.

శ్రీరామకృష్ణుల అద్వైతగురువైన తోతాపురి ఒకసారి శ్రీరామకృష్ణులతో ఆధ్యాత్మిక చర్చలు జరుపుతున్నప్పుడు అక్కడికి ఒక తోటమాలి వచ్చి, హుక్కాను అంటించుకోవడానికి పక్కనే ఉన్న ధుని నుండి నిప్పుకణికను తీసుకున్నాడు. అది గమనించిన తోతాపురి అతణ్ణి కొట్టడానికి వెళ్ళాడు. అప్పుడు శ్రీరామకృష్ణులు 'సర్వం బ్రహ్మమయం అనే అనుభూతిని పొందిన మీరు అదంతా మరచిపోయి ఆ తోటమాలిని కొట్టబోయారు' అని నవ్వుతూ అన్నారు. ఆ మాటలు విన్న తోతాపురి తన తప్పును గ్రహించి 'క్రోధం నన్ను ఆవరించింది. ఈ క్షణం నుండి దాన్ని విడిచివేస్తాను' అని సంకల్పించుకున్నాడు.

ఇలా ఆధునిక కల్పతరువైన శ్రీరామకృష్ణులను ఆశ్రయించిన పండితులు, పామరులు, ధనికులు, పేదలు, పతితుల ప్రాపంచిక వాసనలు సమూలంగా నాశనమై పరిపూర్ణతను పొందారు. అందుకే మనం కూడా *'శ్రీరామకృష్ణా! ఓ కల్పతరువా! శ్రేయమునిచ్చేటి వరదాతవు నీవే!'* అంటూ శ్రీరామకృష్ణులను ఆశ్రయిద్దాం. మనలోని ప్రాపంచిక వాంఛల్ని త్రుంచి, పరిపూర్ణతను ప్రసాదించమని ప్రార్థిద్దాం. ❖

**భగవంతుణ్ణి ఏమి అడగాలి? భగవంతుణ్ణి ఐహిక విషయాల కోసం ప్రార్థించక ఆయన యందు నిర్హేతుక భక్తి కలిగేలా, ఆయన మాయకు ఆకర్షింపబడకుండేటట్లుగా కటాక్షించమని ప్రార్థించాలి. - శ్రీరామకృష్ణులు**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+January+2015**

* * *